APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

సంపుటి :9 సంచిక : 192 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 17-12-2022 శనివారం పేజీలు :4 వెల : రూ.3/-



















## ప్రతిష్ఠాత్మక కార్యక్రమం.. ఎవరూ అలక్ష్యం చేయొద్దు: సీఎం జగన్



**అమరావతి :** రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక చేపట్టిన సంక్షేమాభివృద్ధి పథకాల వల్ల జరిగిన మేలును ప్రజలకు వివరించి.. ఆశీస్సులు కోరేందుకు చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిహౌసమీక్ష నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ఎమ్మెల్యేలు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డినేటర్లు తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. 32 మంది ఎమ్మెల్యేలు తక్కువ రోజులు పాల్గొన్నారని, రానున్న రోజుల్లో వారు మరింతగా ప్రజల్లోకి వెళ్లాలని సీఎం సూచించారు. ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ఎవరూ అలక్ష్యం చేయొద్దు. మార్చి నాటికి పూర్తిస్థాయి నివేదికలు తెప్పిస్తానని సీఎం అన్నారు.

**సీఎం జగన్ ఇంకా ఏం మాట్లాడారంటే..:**

**సచివాలయాల పరిధిలో పార్టీ కన్వీనర్లుగా సమర్థులైన వారే ఉంటారు:** నాయకత్వం వహించే సామర్థ్యం ఉన్న కార్యకర్తలను సచివాలయ కన్వీనర్లుగా నియమించడం జరుగుతుంది. ఆ తర్వాత గృహ సారథుల నియామకం జరుగుతుంది. ప్రతి 50 ఇళ్లకు ఇద్దరు చొప్పున నియమిస్తాం. జనవరిలో ఆసరా మూడో దఫా చెల్లింపు జరగబోతున్నది. రూ.6500 కోట్లు ఇవ్వబోతున్నాం. దానికి సంబంధించి ఇంటింటా ప్రచారం చేస్తూ, వారికి లేఖలు అందిస్తాం. ఆ తర్వాత గృహ సారథుల నియామకానికి సంబంధించి మరో దఫా వెరిఫికేషన్ ఉంటుంది.

**ఎంపిక బాధ్యత ఎమ్మెల్యేలదే:** సచివాలయాల కన్వీనర్లుగా ఎమ్మెల్యేలకు ఇష్టం వచ్చిన వారిని నియమించుకోవచ్చు. వారు సమర్థులై ఉండాలి. వారికి తప్పనిసరిగా స్మార్ట్‌ఫోన్ ఉండి తీరాలి. అయితే ఎక్కడా వలంటీర్లు గృహసారథులుగా ఉండకూడదు. అలాగే వారు ఆ 50 ఇళ్లకు సంబంధించిన వారై ఉండాలి.

**తప్పనిసరిగా పర్యటించాలి:** డిసెంబర్ 21 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యేల ద్వారా ట్యాబ్‌ల పంపిణీ మొదలవుతుంది. పగలు ఆ కార్యక్రమం చేసి, సాయంత్రం గడప గడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలి. అలాగే 1వ తేదీ నుంచి పెన్షన్ల పంపిణీ. ఇక్కడ కూడా వారం రోజుల పాటు ఎమ్మెల్యేలు ఏదో ఒక మండలంలో పర్యటించాలి. సాయంత్రం గడప గడపకూ కార్యక్రమంలో పాల్గొనాలి. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్దేశించిన విధంగా జరగాలి. ప్రతి సచివాలయ పరిధిలో కనీసం రెండు రోజులు.. రోజుకు కనీసం 6 గంటల పాటు తిరగాలి. అలా తిరగని ఎమ్మెల్యేలు.. మరోసారి ఆయా సచివాలయాలు సందర్శించాలి. ప్రతి ఇంటికి వెళ్లాలి. ప్రతి ఇంట్లో కనీసం 5 నిమిషాలు గడిపి, వారికి ప్రభుత్వం వల్ల కలిగిన ప్రయోజనాలు వివరించాలి.

**ప్రతి ఇంటికి వెళ్లాలి:** ఒక వేళ ఒక గ్రామంలో రెండు రోజుల్లో మొత్తం తిరగలేమనుకుంటే, మూడు, నాలుగు రోజుల టైమ్ తీసుకోండి. కానీ ప్రతి ఇంటికి వెళ్లండి. ఎక్కడా తొందరపడకూడదు. మొక్కుబడిగా పని చేయొద్దు. ఒక ఊరు తీసుకుంటే కచ్చితంగా పూర్తి చేయండి. లేకపోతే మీరు తమ ఇంటికి రాలేదని, వారు వ్యతిరేకం అయ్యే అవకాశం ఉంది. వారు మనకు ఓటేయరని తెలిసినా, మీరు పోవడం మానకండి. ఎందుకంటే వారికి ఎంత మంచి చ్యేశామన్నది మన దగ్గర రికార్డులు ఉన్నాయి. వాటిని చిరునవ్వుతో వివరిస్తే, వారి మనస్సు మారొచ్చు. కాబట్టి ప్రతి గ్రామానికి వెళ్లండి. ప్రతి ఇల్లు సందర్శించండి.

పనుల్లో రాజీ వద్దు:అలాగే గ్రామాల్లో అత్యధిక ప్రభావం చూపే (హై ఇంప్యాక్ట్ వర్క్) పనులనే గుర్తించండి. ఎక్కడా స్వప్రయోజనాలు ఆశించకండి. ఎవరినో సంతోషపర్చాలని కూడా ఆలోచించొద్దు. ఆ పనుల కోసం ప్రతి సచివాలయానికి కేటాయిస్తున్న నిధుల్లో ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. అందువల్ల మీరు పనుల ప్రాధాన్యతను గుర్తించి, అక్కడికక్కడే ప్రతిపాదనలతో అప్‌లోడ్ చేస్తే, వెంటనే ఆమోదించడం జరుగుతుంది.

**మీరంతా మళ్లీ గెలవాలి:** ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే, మీ మీద నాకు ప్రేమ ఎక్కువ. మీలో ఎవ్వర్నీ పోగొట్టుకోవడం నాకిష్టం లేదు. మీ అందరినీ మళ్లీ చట్టసభలో చూడాలి. అదే నా కోరిక. మనం మన బాధ్యత సక్రమంగా నెరవేర్చకపోతే, కోట్ల మంది నష్టపోతారు. ఇవాళ రాష్ట్రంలో కులాల మధ్య కాదు.. క్లాస్‌ల మధ్య యుద్ధం జరుగుతోంది. పేదలు, పెత్తందార్ల మధ్య యుద్ధం జరుగుతోంది. ప్రతి పేదవాడికి ప్రతినిధి ఎవరంటే మనమే.

## చైనా యుద్ధానికి సిద్ధమవుతుంటే ప్రభుత్వం నిద్రపోతోంది: రాహుల్ గాంధీ

**జయపుర :** పొరుగు దేశం చైనా మనపై యుద్ధానికి సిద్ధమవుతోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిద్రపోతోందని ఆరోపించారు. అసలు ముప్పేలేనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇదే విషయాన్ని తాను గడిచిన రెండేళ్లుగా చెబుతున్నానని తెలిపారు. ఇటీవల అరుణాచల్‌ప్రదేశ్‌లో తవాంగ్ సెక్టార్ వద్ద ఇరు దేశాల సైనికుల ఘర్షణల నేపథ్యంలో రాహుల్ గాంధీ దీనిపై స్పందించారు. ఆయన చేపట్టిన 'భారత్ జోడో యాత్ర' వంద రోజులు పూర్తిచేసుకున్న నేపథ్యంలో రాజస్థాన్‌లో విలేకరులతో మాట్లాడారు.

"చైనా నుంచి ముప్పు స్పష్టంగా కనిపిస్తోంది. వారు చొరబాటు కోసం కాదు.. యుద్ధం కోసం సన్నద్ధమవుతున్నారు. ఇదే విషయాన్ని రెండుమూడేళ్లుగా చెబుతున్నా. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పైగా ఈ విషయాన్ని దాచడానికి ప్రయత్నిస్తోంది. ఇలాంటి విషయాల్లో పట్టీపట్టనట్లు వ్యవహరించడం తగదు. అరుణాచల్ ప్రదేశ్, లద్దాఖ్‌లో వారు ప్రమాదకరంగా సన్నాహాలు చేసుకుంటూ ఉంటే.. మన ప్రభుత్వం నిద్రపోతోంది" అని విమర్శించారు. "చైనా సన్నాహాలపై ఎవరి మాటా వినకూడదని ఈ ప్రభుత్వం అనుకుంటోంది.వారు ఉపయోగిస్తున్న ఆయుధ సంపత్తి, వారు చేస్తున్నది చూస్తుంటే యుద్ధానికి సిద్ధమవుతున్నారన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. కానీ మన ప్రభుత్వం ఈ విషయాన్ని దాస్తోంది" అని రాహుల్ గాంధీ అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వ్యూహాత్మకంగా పనిచేయడం లేదని విమర్శించారు.

భారతీయ జనతా పార్టీని గద్దె దించేది కాంగ్రెస్ పార్టీనేనని రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పనైపోయిందని చాలా మంది ఊహించుకుంటున్నారని, కానీ, భాజపాను ఓడించేది తామేనన్న విషయాన్ని నోట్ చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి భారీ సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారని, వారిని సమర్థంగా వినియోగించుకుంటే రాజస్థాన్‌లో మరోసారి కాంగ్రెస్ పార్టీదే గెలుపని విశ్వాసం వ్యక్తంచేశారు. భాజపాపై పోరాడే సత్తా లేనివారు పార్టీని వీడాలని మరోసారి ఘాటుగా వ్యాఖ్యానించారు. పార్టీపై విశ్వాసం ఉన్నవాళ్లు మాత్రమే ఉండాలని సూచించారు. తాను చేపట్టిన భారత్ జోడో యాత్రకు రాజస్థాన్ సహా హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. పార్టీ కార్యకర్తలే కాదు.. ప్రజలు సైతం ఆదరిస్తున్నారని చెప్పారు.

## జనవరి 1 వరకు.. సుప్రీంకోర్టులో 'బెంచ్'లు ఉండవు..

**దిల్లీ :** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది శీతాకాల సెలవుల సమయంలో సుప్రీంకోర్టులో ఎలాంటి బెంచ్‌లు అందుబాటులో ఉండవని స్పష్టం చేశారు.

డిసెంబరు 17 నుంచి జనవరి 1 వరకు రెండు వారాల పాటు సర్వోన్నత న్యాయస్థానానికి శీతాకాల సెలవులు ఉన్నాయి. ఈ సమయంలో సాధారణంగా వెకేషన్ బెంచ్‌లను ఏర్పాటు చేసేవారు. అయితే ఈ సారి జనవరి 1వ తేదీ వరకు సుప్రీంకోర్టులో ఏ బెంచ్‌లు అందుబాటులో ఉండవని జస్టిస్ చంద్రచూడ్ నేడు.. న్యాయమూర్తులకు వెల్లడించారు. తిరిగి 2023 జనవరి 2వ తేదీన సుప్రీంకోర్టులో సాధారణ కార్యకలాపాలు మొదలవు తాయని తెలిపారు.

కోర్టుల సెలవులపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు నిన్న రాజ్యసభలో వ్యాఖ్యలు చేశారు. న్యాయస్థానాలకు సుదీర్ఘ సెలవులతో న్యాయం కోరేవారు అసౌకర్యానికి గురవుతున్నారనే భావన ప్రజల్లో ఉందని రిజిజు వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో శీతాకాల సెలవుల్లో బెంచ్‌లు ఉండబోవంటూ సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ చేసిన ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.

న్యాయస్థానాలకు సెలవుల అంశం గతంలోనూ అనేకసార్లు చర్చకు దారితీసింది. దీనిపై మాజీ సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణ గతంలో ఓసారి మాట్లాడారు. న్యాయమూర్తులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే పనిచేస్తూ.. సుదీర్ఘ సెలవులు తీసుకుని సౌకర్యవంతమైన జీవితాన్ని సాగిస్తున్నారని ప్రజల్లో అపోహ ఉందని ఆయన అన్నారు. కానీ అది నిజం కాదని, జడ్జీలు ఒక్కోసారి తమ తీర్పుల గురించి ఆలోచిస్తూ ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతారని తెలిపారు. కేసుల అధ్యయనం కోసం వారాంతాలు, సెలవుల్లో పనిచేసి రోజులున్నాయని చెప్పారు.

## కరోనా బూచీగా ఆశీలకు మంగళం?

### - మచిలీపట్నం కార్పోరేషన్లో ఆశీల వసూళ్ల సొమ్ము కొందరి జేబుల్లోకి?
### -40లక్షల రూపాయల ఆదాయంకు గండి కొట్టే పనిలో ఆ నాయకులు!!
### - స్వార్ధ ప్రయోజనాల కోసమే ఆశీల వేలం పాటలకు అడ్డుపడుతున్న వైనం




**(విన్యూస్-మచిలీపట్నం):** మచిలీపట్నం కార్పోరేషన్లో వింత పరిస్థితి నెలకొంది. గ్రామ పంచాయితీల నుంచి కార్పోరేషన్ల వరకు ఆశీల వసూళ్ల కార్యక్రమం ఉంటుంది. ఆయా పంచాయితీలకు గాని మున్సిపాలిటీలకు గాని కార్పోరేషన్లకు గాని ఆశీల పాటల ద్వారా వచ్చే ఆదాయంతోనే వాటి పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వినియోగిస్తారు. 2020 కరోనా వచ్చిన నేపథ్యంలో లాక్‌డౌన్ తదనంతర పరిణామాల నేపథ్యంలో ఆశీల వసూళ్లను నిలిపేశారు. ఆ తర్వాత 2021 సెకండ్ వేవ్ రావడంతో ఆశీల పాటలను నిర్వహించలేదు. సెకండ్ వేవ్ ముగిసింది. దేశంలో రాష్ట్రంలో జిల్లాలో మన మచిలీపట్నంలో కరోనా పూర్తిగా అదుపులోకి వచ్చింది. జనజీవనం సాధారణ స్థితికి చేరింది. కాని ఆశీల వసూళ్లకు పాటల నిర్వహణ మాత్రం జరగడం లేదు. చిన్న పాటి పంచాయితీల్లోనూ ఆశీల వసూళ్ల కార్యక్రమం జరుగుతుండటం గమనార్హం.

**సిబ్బంది వసూళ్లు ఎటు పోతున్నాయో..?**

ఆశీల పాటలు నిర్వహించకపోవడంతో కార్పోరేషన్ సిబ్బందితోనే గత కొన్ని నెలలుగా వసూళ్లు కార్యక్రమం చేస్తున్నారు. అయితే ఇందులోనే మర్మం దాగి ఉంది. నిత్యం ఆశీల వసూళ్లు చేస్తున్నారు కాని అవి పురపాలక సంఘ ఖజానాకు జమ కావడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. వేలాది రూపాయల మేర రోజూ వసూలు చేస్తున్న సొమ్ము ఎటుపోతుందో ఆ 'కిట్ట' పరమాత్మకే తెలియాలని పలువురు పేర్కొంటున్నారు. కార్పోరేషన్లో అధికారులు ఎవరు ఉన్నా అంతా ఆ కిట్ట పరమాత్మకు సలహాదారుడుగా వ్యవహరిస్తున్న ఓ చిరు ఉద్యోగిదే హవా అని తెలుస్తోంది. దీంతో ఆర్ఐలు ఉన్నా ఏమీ చేయలేని పరిస్థితి అని సమాచారం. కింది స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నా ఇప్పటి వరకు కార్పోరేషన్‌కు జమ అయిన మొత్తం ఎంత అంటే దిక్కులు చూడాల్సిన పరిస్థితి. వసూలు చేసే సిబ్బంది నుంచి చోటా మోటా రాజకీయ నాయకుల వరకు ఆ వసూళ్ల మొత్తం వెళ్తుండటంతోనే అందరూ కిమ్మనకుండా ఉన్నారని సమాచారం.

**అందుకే వసూళ్లు వద్దంటున్నారేమో!**

ఆశీళ్ల నిర్వహణకు పాటలు రానున్న ఆర్థిక సంవత్సరంలో అన్నా పెడతారనుకున్న కాంట్రాక్టర్లకు నిరాశే ఎదురయ్యింది. కార్పోరేషన్‌కు ఆశీల పాటల నిర్వహణ ద్వారా ఏటా 40లక్షల రూపాయల వరకు ఆదాయంగా సమకూరుతుంది. సదరు నిధులతో నగరంలోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వీలు ఉంది. కాని ఆశీల పాటల నిర్వహణ చేపడితే గత కొన్ని నెలలుగా ఆదాయ వనరుగా రోజువారి ఖర్చులకు వాడుకున్న చోటా మోటా నాయకులకు అది ఇష్టం లేదు. దీంతోనే కరోనా పేరుతో వ్యాపారాలు లేవనే సాకుతో ఆశీల పాటల నిర్వహణ అంశాన్ని కౌన్సిల్‌లో వాయిదా వేయించారని గుత్తేదారులు అభిప్రాయపడుతున్నారు. చిన్న చిన్న పంచాయితీల్లో సైతం ఆశీల పాటల నిర్వహణ జరిగాయి. కాని జిల్లా కేంద్రం మచిలీపట్నం కార్పోరేషన్లో కరోనా పేరుతో మరికొన్ని నెలల పాటు కార్పోరేషన్ సొమ్ము స్వాహా చేసేందుకు ఆ నాయకులు యత్నిస్తున్నారని సీనియర్ సిటిజన్లు అభిప్రాయపడుతున్నారు. దీనిపై మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు చేపట్టాలని, అప్పటివరకు సిబ్బంది చేసే వసూళ్లను పూర్తి స్థాయిలో కార్పోరేషన్ ఖజానాకు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. అదీ సంగతి మచిలీపట్నం కార్పోరేషన్లో ఆశీల వసూళ్ల పాటల వాయిదా వెనక కథండి...అదీ సంగతి..!

# గుజరాత్, హిమాచల ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు మరియు ఢిల్లీ మున్సిపల్ ఎన్నికలు- ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండా - పరిశీలన!

ఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్‌కు జరిగిన ఎన్నికలతో పాటు భారతదేశంలో జరిగిన తాజా అసెంబ్లీ మరియు ఉపఎన్నికలలో, గుజరాత్‌లో మాత్రమే బిజెపి స్పష్టమైన విజయాన్ని సాధించినప్పటికీ, నిశితమైన విశ్లేషణ రాష్ట్రాల అంతటా హిందూత్వ ఓట్ల మరింత ఏకీకరణను వెల్లడిస్తుంది.

వాటిలో, గుజరాత్‌లో బీజేపీ వరుసగా 7వ సారి విజయం సాధించడం, 2017 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 182 సీట్లకు గాను 156 సీట్లు, 57 సీట్లు అధికంగా సాధించడం, రాష్ట్ర ఎన్నికల్లో ఇది అతిపెద్ద విజయం. గుజరాత్‌లో పోలైన ఓట్లలో 52 శాతానికి పైగా ఓట్లను సాధించి, ఎన్నికలకు స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి దీనిని లాంచింగ్ ప్యాడ్‌గా ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో బిజెపి/ఆర్‌ఎస్‌ఎస్‌లు ఒకవైపు అత్యధిక హిందూత్వ ఓట్లను తమకు అనుకూలంగా పోల్ చేయించుకునేందుకు, మరోవైపు బీజేపీ వ్యతిరేక ఓట్లను విభజించేందుకు అనేక ఎత్తుగడలతో అత్యంత జాగ్రత్తలు తీసుకున్నారు. నిస్సందేహంగా, రెండు దశాబ్దాల క్రితం మోదీ వేసిన కార్పొరేట్–కాషాయ గుజరాత్ మోడల్, శతాబ్ది సంవత్సరం అయిన 2025 నాటికి హిందూరాష్ట్ర ఏర్పాటు స్థాపన లక్ష్యం పట్ల ఎటువంటి అడ్డంకులు లేకుండా ఆర్‌ఎస్‌ఎస్ విజయ చిహ్నంగా ముందుకు సాగటానికి ప్రయాణం చేస్తుంది.

మరోవైపు, 2022 గుజరాత్ ఎన్నికలు కాంగ్రెస్ చరిత్రలో అతిపెద్ద పతనానికి సాక్ష్యంగా మిగిలాయి. 2017లో 77 సీట్ల నుండి 2022లో కేవలం 16కి పడిపోయయాయి. మరియు ఓట్ల శాతం 14 శాతానికి పైగా తగ్గి, బాగా క్షీణించాయి. ఇక్కడ యూనిఫాం సివిల్ కోడ్, లక్ష్మీ, గణేశుల చిత్రాలతో కరెన్సీ నోట్లను ముద్రించడం, హిందూ దేవాలయాలకు ప్రభుత్వం అందించే ఉచిత తీర్థయాత్ర వంటి డిమాండ్ల ద్వారా హిందుత్వానికి 'రాజు కంటే ఎక్కువ విశ్వాసపాత్రమైన' దృక్పథంతో ఆమ్ ఆద్మీ పార్టీ( ఆప్) ప్రవేశం జరిగింది. ముస్లిం మైనారిటీని ఒంటరిగా చేయడంలో మరియు మెజారిటీ హిందూత్వ ఓట్లను ఏకీకృతం చేయడంలో నిర్ణయాత్మక కారకాల్లో ఇది ఒకటి. ఈ విధంగా గుజరాత్‌లోని మొత్తం ముస్లిం–ఆధిపత్య ప్రాంతాలలో భారతీయ జనతా పార్టీ మరియు అమ్ ఆద్మీ పార్టీ చేసిన కఠోర–హిందూత్వ ప్రచారాలు, మృదు–హిందుత్వ కాంగ్రెస్‌ను స్థిరీకరించినప్పటికీ, భారతీయ జనతా పార్టీ గరిష్ట లాభాలను పొందగలిగేలా చేసింది. ఈ ప్రక్రియలో, అమ్ ఆద్మీ పార్టీ( ఆప్) తన ఓట్ల వాటాను 12 శాతానికి పైగా పెంచుకుంది. ఇది గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ యొక్క ఓట్ల శాతం అతిపెద్ద పతనానికి దారితీసింది. ముస్లిం మెజారిటీ ప్రాంతాలతో పాటు, గిరిజన ప్రాంతాలలో అమ్ ఆద్మీ పార్టీ( ఆప్) యొక్క సమ్మిళిత, బహుళ ప్రచారాలు, కాంగ్రెస్‌ను పక్కనపెట్టి, గుజరాత్‌లోని 27 షెడ్యూల్డ్ తెగల సీట్లలో 23 సీట్లను గెలుచుకోవడానికి భారతీయ జనతా పార్టీకి అమ్ ఆద్మీ పార్టీ( ఆప్) సహాయపడింది. మొత్తంగా, హిందుత్వ కవలలు, భారతీయ జనతా పార్టీ మరియు ఆమ్ ఆద్మీ పార్టీ రెండూ విడుదల చేసిన దుర్మార్గపు మతపరమైన ధ్రువణత( పోలరైజేషన్), మొత్తం మెజారిటీ ఓట్లను భారతీయ జనతా పార్టీతో మరింతగా ఏకీకృతం చేయడానికి దారితీసింది.అదే విధంగా అమ్ ఆద్మీ పార్టీ కూడా జాతీయ పార్టీగా ఎదగడానికి సహాయపడింది.

అయితే, గుజరాత్‌లో దాదాపు 10 శాతంగా ఉన్న ముస్లింలకు వ్యతిరేకంగా రూపొందించిన మతపరమైన ధ్రువణత (పోలరైజేషన్ )హిమాచల్ ప్రదేశ్‌లో ఆచరణలో సాధ్యం కాలేదు. అక్కడ వారి శాతం కేవలం 2 శాతం మాత్రమే. హిమాచల్ ప్రదేశ్‌లో దూకుడు మరియు ధ్రువీకరణ గుజరాత్ మోడల్ ప్రచారం ,పరిమిత పరిధిని కలిగి ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో సాధ్యపడలేదు.

హిమాచల్ ప్రదేశ్, బిజెపి అధ్యక్షుడు నడ్డా యొక్క సొంత రాష్ట్రం అయినప్పటికీ, హిమాచల్ ప్రదేశ్లో హిందుత్వ గురించి తక్కువ స్థితిలో( ప్రొఫైల్) ఉంచడానికి కాషాయ పార్టీ అయిన, భారతీయ జనతా పార్టీ నీ, మరియు అమ్ ఆద్మీ పార్టీని, ఓటర్లుఈ రెండు పార్టీలను నెట్టి వేసారు. ఆ విధంగా, అమ్ ఆద్మీ పార్టీ తన దృష్టిని హిమాచల్ ప్రదేశ్ నుండి దాదాపుగా మళ్లించగా, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్– భారతీయ జనతా పార్టీ నాయకత్వం గుజరాత్ లాంటి మతపరమైన ధ్రువణత( పోలరైజేషన్ )లేకపోవడంతో, కాంగ్రెస్ పార్టీ –యాపిల్ రైతుల సమస్యలను గొప్ప ప్రచారాస్త్రంగా వాడుకుంటూ(హైలైట్ చేస్తూ), ఆర్మీ రిక్రూట్‌మెంట్ యొక్క అగ్నిపథ్ స్కీమ్‌ను ప్రచార అస్త్రంచేస్తూ (హైలైట్ చేస్తూ), బిజెపికి వ్యతిరేకంగా అధికార వ్యతిరేక కారకాన్ని, హిమాచల్ ప్రదేశ్ లో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ఉపయోగించుకోగలిగింది. ప్రభుత్వ ఉద్యోగుల పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ తదితర హామీలతో పాటు, ఉపయోగించుకుంటూ ,ఫలితంగా, ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినప్పటికీ, కాంగ్రెస్ మరియు భారతీయ జనతా పార్టీల మధ్య ఓట్ల శాతంలో ఇప్పటికీ ఒక శాతం కంటే తక్కువ వ్యత్యాసం ఉంది, ఇది హిందుత్వ బలమైన అంతర్రవాహాన్ని ఈ రాష్ట్రంలో సూచిస్తుంది.

ఇంతలో, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు ఆజం ఖాన్ మరియు అతని సహచరులు గత రెండు దశాబ్దాలుగా నిరంతరం విజయం సాధించిన ఉత్తర ప్రదేశ్ ( యుపి)లోని రాంపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో హిందుత్వ ఫాసిజం యొక్క నిజమైన రంగు దాని స్పష్టమైన వ్యక్తీకరణను కలిగి ఉంది. సాపేక్షంగా ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్న సమాజ్‌వాదీ పార్టీకి ఉన్న ఈ కోటలో తొలిసారిగా బీజేపీ విజయం సాధించింది. ఉత్తరప్రదేశ్( యుపి)లో ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో పోలింగ్ సగటు 55 శాతం కాగా, రాంపూర్‌లో 33.94 శాతం మాత్రమే నమోదైంది, అయితే 2019 ఎన్నికల్లో 56.61 శాతం నమోదైంది. ఇప్పుడు నివేదికల ప్రకారం, కార్పొరేట్–కాషాయ మీడియా చాలా అరుదుగా ప్రాధాన్యత ఇస్తుంది. అయితే మొత్తం రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం ఫాసిస్ట్ పాలనతో విలీనం చేయబడింది.ముస్లింలు మెజారిటీ ఉన్న ప్రాంతాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా నిరోధించడానికి పోలీసులు మరియు పరిపాలన వర్గాలు అన్ని మార్గాలను ఉపయోగించారు. మరియు మరొక వైపు హిందూత్వ ఓట్ల ఏకీకరణను సులభతరం చేయడం జరిగింది. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) ఫాసిస్టులకు ఇది పరీక్షా సాధన కూడా కావచ్చు.

అసెంబ్లీ మరియు ఉప ఎన్నికలతో పాటు, ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో భావజాలం, పట్టణ మధ్యతరగతి ఆధారిత ఆమ్ ఆద్మీ పార్టీ( ఆప్) విజయం కూడా హిందుత్వ బ్యాండ్‌వాగన్‌కే చెందుతుంది. ఢిల్లీ మునిసిపల్ కౌన్సిల్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ( ఆప్ )విజయంతో పాటు, 2017లో 36 శాతం ఉన్న బీజేపీ ఓట్ల శాతం 2022లో 39 శాతానికి పెరగడం కూడా ఫాసిస్ట్ శక్తుల పురోగతికి ప్రతిబింబం గా మనం చూడవచ్చు. సహజంగానే, అవినీతి వ్యతిరేక ప్లాంక్ ఉన్నప్పటికీ, ఆర్థికంగాబలహీన వర్గాల రిజర్వేషన్( ఈ డబ్ల్యూ ఎస్), ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం (సి ఏ ఏ) మరియు జాతీయ పౌరసత్వ పట్టిక( ఎన్.ఆర్.సి) విషయంలో వ్యక్తీకరించబడిన మైనారిటీలు మరియు దళితుల పట్ల దాని విధానంలో బిజెపికి ఉన్న అదే తరంగదైర్ఘ్యం ఆమ్ ఆద్మీ పార్టీకి ఉంది. యూనిఫాం సివిల్ కోడ్ మొదలైనవి ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద మరియు దీర్ఘకాలంగా నడుస్తున్న ఫాసిస్ట్ సంస్థ అయిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్)యొక్క మరొక రాజకీయ సాధనంగా భారతీయ జనతా పార్టీ( బిజెపి)తో పోటీ పడుతున్నాయి. వాస్తవానికి, భారతదేశంలోని తదుపరి అతిపెద్ద ఏడు రాజకీయ పార్టీల ఉమ్మడి సంపద సభ్యత్వం కంటే 18 కోట్ల సభ్యత్వం మరియు సేకరించబడిన సంపదతో కూడిన అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ( బిజెపి,) రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్( ఆర్‌ఎస్‌ఎస్) యొక్క ప్రశంసలు పొందిన రాజకీయ సాధనం. అదే సమయంలో, దాని నాయకత్వం పేర్కొన్నట్లుగా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్( ఆర్‌ఎస్‌ఎస్) ఏ పార్టీనైనా తన రాజకీయ సాధనంగా ఉపయోగించుకోవచ్చు. మరియు ఆ కోణంలో మనం చూసినట్లయితే, ఇటీవలి ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ( ఆప్) పాత్ర పూర్తిగా ఈ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ఎజెండాకు అనుగుణంగా ఉంది.

సరిగ్గా చెప్పాలంటే, ఇటీవలి అసెంబ్లీ, ఉప ఎన్నికల సమయంలో పెట్రోలు, డీజిల్,ఇంధనం, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం, పెద్ద ఎత్తున నిరుద్యోగం పెరగటం తీవ్రరూపం దాల్చిన పేదరికం, అవినీతి, జీవన ప్రమాణాలు పడిపోవడం, వ్యవసాయ రంగంలో సంక్షోభం వంటి గంభీరమైన అంశాలేవీ ప్రభావం చూపలేదు. మిగిలిన ప్రభుత్వ రంగంలో, బిలియనీర్ల ద్వారా జాతీయ ఆస్తులను దోచుకోవడం మరియు ప్రకృతిని కార్పొరేట్ దోచుకోవడం మరియు దాని పర్యవసానంగా పర్యావరణ విపత్తు, ప్రజాస్వామ్య హక్కులను నిర్వీర్యం చేయడం, క్రూరమైన ఉపా మరియు రాజకీయ అసమ్మతివాదులపై దేశద్రోహ అభియోగాలు విధించడం మొదలైనవి ప్రధాన సమస్యగా ఉన్నాయి. ఎన్నికల ప్రచారం. ఉదాహరణకు, గుజరాత్‌లో, కార్పొరేట్ మీడియా మోడీని "బలమైన నిర్ణయాలు తీసుకోగల" వ్యక్తిగా, బిజెపిని "ధైర్యమైన మరియు కఠినమైన నిర్ణయాలు తీసుకునే దృఢవిశ్వాసం మరియు ధైర్యం" ఉన్న పార్టీగా ప్రచారం చేస్తూ, మొత్తం సమస్యను సంబరాలకు మళ్లించింది. ఎన్నికలు "ప్రజాస్వామ్య పండుగ"గా గోడి మీడియా వర్ణించింది. రాబోయే రోజుల్లో మరియు 2024 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, కార్పొరేట్ బిలియనీర్లు మరియు వారి కాషాయ మీడియా నిర్వాహకుల మద్దతుతో, ఫాసిస్ట్ శక్తులు వరుస దాడులను ఆశ్రయించడం ద్వారా ఖచ్చితంగా పూర్తి స్థాయి దాడి యొక్క తీవ్ర దశలోకి ప్రవేశిస్తాయనడంలో సందేహం లేదు. హిందుత్వ ఎత్తుగడలు ఇప్పటికే ఆవిర్భవించి, తద్వారా నకిలీ జాతీయవాదాన్ని రెచ్చగొట్టడం, మతం ఆధారంగా ప్రజల మధ్య ద్వేషాన్ని వ్యాప్తి చేయడం మరియు అన్ని రకాల వైరుధ్యాలను పెంచటం, ప్రజా సమస్యలనుపూర్తిగా విస్మరించడం మరియు అన్ని రకాల విభజన శక్తులను పురికోల్పటంగా ఉన్నది.

ఏది ఏమైనప్పటికీ, ఎన్నికల ఫలితాలు చూపించినట్లుగా, కాంగ్రెస్‌తో సహా పాలక వర్గ పార్టీలు ఆత్మ రక్షణలో పడ్డాయి .మరియు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్‌ఎస్‌ఎస్) నయాఫాసిజంపై రాజకీయ దాడిని చేపట్టలేవు. అందువల్ల, శ్రామిక వర్గం మరియు అణగారిన వర్గ ప్రయోజనాలను సమర్థిస్తూ, అదే సమయంలో, స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) సిద్ధాంతమైన మనువాదాన్ని బహిర్గతం చేస్తూ, భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్టు– లెనినిస్టు ) రెడ్ స్టార్ 12వ మహాసభ ఆమోదించిన రాజకీయ తీర్మానంలో స్పష్టంగా వివరించబడింది. విప్లవ–ప్రజాస్వామ్య శక్తులు, అన్ని భావాలు కలిగిన శక్తులతో ఏకమై, ఫాసిస్టుయేతర విభాగాలతో కలిసి, రాష్ట్రాల్లోని నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా సాధ్యమైనంత విస్తృతమైన ఫాసిస్ట్ వ్యతిరేక ఫ్రంట్‌ను నిర్మించేందుకు ముందుకు రావాలి" అనిస్పష్టంగా తెలియజేస్తున్నాము.

**ఆంగ్ల మూలం: కామ్రేడ్ పి. జే .జేమ్స్, ప్రధాన కార్యదర్శి, సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్.,**
**తెలుగు స్వేచ్ఛానుసరణ: మన్నవ హరి ప్రసాద్, పొలిట్ బ్యూరో సభ్యుడు, సిపిఐ (ఎం.ఎల్ )రెడ్ స్టార్.,**
**మొబైల్ నెంబర్: 9346 508846.**

# జైల్లో రక్షణ లేదు.. బెయిల్ ఇవ్వండి: కోర్టుకెళ్లిన ఆఫ్తాబ్



**ఢిల్లీ :** సంచలనం సృష్టించిన కాల్ సెంటర్ ఉద్యోగి శ్రద్ధా వాకర్ హత్య కేసులో నిందితుడు ఆఫ్తాబ్ పూనావాలా బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించాడు. జైల్లో తనకు భద్రత లేదని, బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై ఢిల్లీ సాకేత్ కోర్టు శనివారం (డిసెంబరు 17న) విచారణ చేపట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఆఫ్తాబ్ జ్యుడిషియల్ కస్టడీని ఇటీవల న్యాయస్థానం డిసెంబరు 23 వరకు పొడిగించింది. ప్రస్తుతం అతడు తిహాడ్ జైల్లో ఉన్నాడు.

తన సహజీవన భాగస్వామి అయిన శ్రద్ధా వాకర్‌ను చంపి, ఆమె శరీరాన్ని అతి దారుణంగా ముక్కలు చేసిన ఆఫ్తాబ్‌ను ఢిల్లీ పోలీసులు గత నెల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముమ్మర దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇప్పటికే నిందితుడికి పాలిగ్రాఫ్, నార్కో పరీక్షలు కూడా చేశారు. ఆఫ్తాబ్ చెప్పిన వివరాల ఆధారంగా.. మెహ్రౌలీ అటవీ ప్రాంతంలో కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మానవ అవశేషాలను గుర్తించారు. ఆ శరీర భాగాలు శ్రద్ధావేనని డీఎన్ఏ పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. ఇక నిందితుడి ఇంట్లో గుర్తించిన రక్తం నమూనాలు కూడా మృతురాలివేనని నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు.

శ్రద్ధా హత్య కేసులో పోలీసులు ఇంకా ఛార్జ్‌షీట్ దాఖలు చేయలేదు. ప్రస్తుతానికి నిందితుడిని జ్యుడిషియల్ కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు ఈ కేసులో పోలీసుల తరఫున వాదించేందుకు ఇద్దరు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను నియమిస్తూ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్‌జీ) వీకే సక్సేనా నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఎల్‌జీ కార్యాలయ అధికారులు గురువారం వెల్లడించారు.

# ప్రపంచ వ్యాప్తంగా 'కలరా' కలవరం.. నిండుకున్న టీకా నిల్వలు..



**జెనీవా**: ప్రపంచ వ్యాప్తంగా కలరా వ్యాప్తి విజృంభణ కొనసాగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఇదే సమయంలో ఈ వ్యాధి నిరోధానికి అవసరమైన టీకా నిల్వలు ఖాళీ అవడం/ కనీస స్థాయికి పడిపోయినట్లు ఆందోళన వ్యక్తం చేసింది. సుమారు 30 దేశాల్లో కలరా వ్యాప్తి అధికంగా ఉందన్న డబ్ల్యూహెచ్ఓ.. అంతర్జాతీయంగా మరణాల రేటు పెరుగుతోందని తెలిపింది. ఏటా చోటుచేసుకునే కేసులతో పోలిస్తే వ్యాధి వ్యాప్తి ఈ ఏడాది మూడు రెట్లు అధికంగా ఉందని పేర్కొంది.

'చాలా దేశాల్లో కలరా వ్యాప్తి పెరుగుతోంది.హౌప్రస్తుతం డిమాండుకు సరిపడా టీకాలు మా వద్ద లేవు. చాలా దేశాలు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ వాటిని అందించడం సవాలుగా మారింది' అని ప్రపంచ ఆరోగ్య సంస్థలోని కలరా, అంటువ్యాధుల విభాగాధిపతి డాక్టర్ ఫిలిప్ బార్బోజా పేర్కొన్నారు. కలరా టీకా కొరత ఏర్పడిన నేపథ్యంలో రెండు డోసుల్లో తీసుకోవాల్సిన టీకాను.. ప్రస్తుతానికి ఒక డోసుకే పరిమితం చేశామన్నారు. అయినప్పటికీ డిమాండుకు సరిపడా టీకాలు అందుబాటులోకి లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. తేలికైన చికిత్స, ఎంతో కాలంగా వ్యాప్తిలో ఉన్న కలరా వల్ల 21వ శతాబ్దంలోనూ ప్రజలుహౌప్రాణాలు కోల్పోవడం ఆమోదయోగ్యం కాదన్నారు.

కలరా టీకాకు సంబంధించి ఏటా 3.6కోట్ల డోసులను ప్రపంచ ఆరోగ్య సంస్థ అందుబాటులో ఉంచుతుంది. కానీ, ఇటీవల కరోనా మహమ్మారి విజృంభణతో కొవిడ్ టీకాపైనే తయారీ సంస్థలు దృష్టి సారించాయి. దీంతో కలరాహౌటీకా తయారు చేసేందుకు సంస్థలు ముందుకు రావడం లేదని.. తద్వారా కొరత ఏర్పడుతోందని ఆరోగ్యరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# 'రెండు లక్షలమందితో కొత్త బలగాలు.. మరోసారి కీవ్ ముట్టడికి రష్యా ప్లాన్.. '



**కీవ్ :**ఉక్రెయిన్‌పై సైనిక చర్యలో భాగంగా మొదట్లో దేశ రాజధాని కీవ్‌ను ముట్టడించేందుకు రష్యా విఫలయత్నం చేసిన విషయం తెలిసిందే. అయితే, వచ్చే ఏడాది ప్రారంభ నెలల్లో కీవ్ ముట్టడికి మరో భారీ ప్రయత్నం జరగొచ్చని ఉక్రెయిన్ అంచనా వేస్తోంది. దేశ సాయుధ దళాల కమాండర్– ఇన్– చీఫ్ జనరల్ వాలేరీ జాలుజ్నీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. 'ప్రస్తుతం చాలా వరకు యుద్ధం.. తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉంది. అయితే, రాజధానిని మరోసారి లక్ష్యం చేసుకునే అవకాశం ఉంది. ఈ మేరకు బలగాలను సమీకరించడం, యుద్ధానికి సిద్ధమవడమే మా ముఖ్యమైన విధి' అని తెలిపారు.

'రష్యా ప్రస్తుతం దాదాపు రెండు లక్షల మందితో కొత్త బలగాలను సిద్ధం చేస్తోంది. కీవ్ ముట్టడికి మరోసారి యత్నిస్తుందనే విషయంపై ఎటువంటి సందేహం లేదు. మార్చి, ఫిబ్రవరి.. లేదా జనవరి నెలాఖరులోనే ఇది జరగొచ్చు. ఈ క్రమంలో.. మాస్కో సేనలను ఎదుర్కొనే విషయంలో లెక్కలు వేశాం. ఉక్రెయిన్‌కు 300 ట్యాంకులు, 600– 700 పదాతిదళ పోరాట వాహనాలు, 500 హొవిట్జర్లు అవసరం' అని జాలుజ్నీ తెలిపారు. ఉక్రెయిన్ దక్షిణ భాగం నుంచి తూర్పుదిశగా విస్తరించి ఉన్న తమ సరిహద్దులను కాపాడుకోవడం ముఖ్యమైన సవాలు అనిహౌపేర్కొన్నారు.

'యుద్ధభూమిలో వరుస అవమానకర ఓటముల క్రమంలో.. ఉక్రెయిన్ విద్యుత్ వ్యవస్థపై రష్యా దాడులకు పాల్పడుతోంది. ఎందుకంటే..హౌరాబోయే నెలల్లో భారీ దాడులకు వనరుల సేకరణ కోసంహౌమాస్కో సేనలకు సమయం కావాలి' అని చెప్పారు. క్షిపణులు, డ్రోన్ దాడుల ద్వారా పవర్ గ్రిడ్ విధ్వంసం సాధ్యమేనని చెబుతూ.. ఈ విషయంలో తాము ప్రస్తుతం పతనం అంచున ఉన్నట్లు అనిపిస్తోందన్నారు. ఇదిలా ఉండగా.. రష్యా వరుస దాడులతో ఉక్రెయిన్ విద్యుత్ నెట్‌వర్క్ ఇప్పటికే తీవ్రంగా ధ్వంసమైంది. విద్యుత్ అంతరాయాల కారణంగా లక్షలాదిహౌఉక్రెనియన్లు అంధకారంలో చిక్కుకుపోతున్నారు.

# రణరంగమైన మాచర్ల.. రాళ్లు, గాజు సీసాలతో తెదేపా కార్యకర్తలపై దాడి



**మాచర్ల :** అధికారమే అండగా వైకాపా విధ్వంసానికి తెగబడింది. ఆ పార్టీ కార్యకర్తలు చేసిన విధ్వంసకాండలో పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం మంటల్లో చిక్కుకుంది. ఎటు చూసినా దాడులు, మంటలతో పట్టణంలో భయాందోళన నెలకొంది. దాదాపు 3గంటలకు పైగా సాగిన దమనకాండలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఇల్లు, పార్టీ కార్యాలయం, నేతల వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. పలువురు కార్యకర్తలు గాయపడ్డారు.

తెదేపా శ్రేణులపై వైకాపా కార్యకర్తలు కర్రలు, రాళ్లు, గాజు సీసాలతో దాడులు చేసిన ఘటన పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. 'ఇదేం ఖర్మ.. రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా తెదేపా కార్యకర్తలు స్థానిక రింగురోడ్డు నుంచి ప్రదర్శన చేపట్టారు. ఈ క్రమంలో మున్సిపల్ కార్యాలయం వద్ద వైకాపా శ్రేణులు కూడా భారీగా మోహరించారు. చిన్న కాన్వెంట్ వద్దకు తెదేపా ప్రదర్శన చేరుకోగానే వైకాపా శ్రేణులు ఒక్కసారిగా రాళ్లు, సీసాలు విసిరారు. తెదేపా శ్రేణులు ప్రతిఘటించే ప్రయత్నం చేయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఇరువర్గాలు కర్రలతో దాడులకు దిగాయి. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఇంత గొడవ జరుగుతున్నా పోలీసులు అక్కడికి రాలేదని తెదేపా నేతలు ఆరోపించారు. గొడవ ముగిసిన తర్వాత పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. ప్రదర్శన నిలిపివేసి అక్కడి నుంచి వెళ్లిపోవాలని తెదేపా మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిని పోలీసులు బలవంతంగా పంపించేశారు. పట్టణంలో 144 సెక్షన్ విధించారు. ఇద్దరు వైకాపా కార్యకర్తలకు గాయాలు కావడంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### మాచర్ల తెదేపా కార్యాలయానికి నిప్పు

వైకాపా, తెదేపా శ్రేణుల మధ్య ఘర్షణ తర్వాత తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బ్రహ్మారెడ్డిని పోలీసులు అరెస్టు చేసి గుంటూరు తరలించారు. ఆ తర్వాత మాచర్లలో వైకాపా శ్రేణులు మరింత రెచ్చిపోయారు. మాచర్ల తెదేపా కార్యాలయానికి నిప్పు పెట్టడంతో పూర్తిగా దగ్ధమైంది. పలువురు తెదేపా నాయకుల కార్లకు నిప్పు పెట్టి దగ్ధం చేశారు. దీంతో మాచర్లలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైకాపా శ్రేణుల దాడిని తెదేపా అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. బాధ్యులపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాచర్ల హింసపై గుంటూరు డీఐజీకి ఫోన్ చేసి చంద్రబాబు మాట్లాడారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**(విన్యూస్-మచిలీపట్నం):** సమస్త ప్రజలకు పరమానందం కలిగించేందుకు రక్షకుడు ఏసుక్రీస్తు జననం జరిగిందని విచారణ గురువు రెవ ఫాదర్ లాము జయరాజు పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నంలో సెయింట్‌ఫ్రాన్సిస్ స్కూల్ ఆవరణలో గల డిజిఎం జోజిబాబు నివాసంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడకలను విచారణ గురువు రెవ ఫాదర్ లాము జయరాజు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సెమీక్రిస్మస్ వేడుకల్లో సిస్టర్స్, ఉపదేశీకులు, సంఘ పెద్దలు, ఎఐసిసి సభ్యులు మువ్వల యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# 41 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్



**(వి న్యూస్ మచిలీపట్నం):** కారుణ్య నియామకం కింద అర్హులైన 41 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నియామక పత్రాలను అందించారు. శుక్రవారం ఆయన తన బంగ్లాలో బాధిత కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందించారు. విధుల నిర్వహణ సమయంలో మరణించిన బాధిత కుటుంబానికి ఆసరాగా ఉండాలనే ఉద్దేశ్యంతో కుటుంబ సభ్యునికి ఉద్యోగ అవకాశం కల్పించారు. ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో 20 మంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ లో 5గురు, జిల్లా పంచాయతీ డిపార్ట్ మెంట్ లో ఇద్దరుతో కలిపి మొత్తం 27మందికి గ్రామ సచివాలయాల్లో పనిచేసే విధంగా ఉద్యోగాలను కేటాయించారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు జూనియర్ అసిస్టెంట్లుగా 10 మంది, వీఆర్వోగా ఒకరు, ఆఫీస్ సబార్డినేట్గా ముగ్గురుతో కలిపి మొత్తం 14 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. తమకు ఇచ్చిన విధులను అంకిత భావంతో నిర్వర్తించాలని, కుటుంబ సభ్యులను ఏ లోటు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ వారికి హితవు పలికారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా ప్రజా రవాణాధికారి నాగేశ్వరరావు, కలెక్టరేట్ సెక్షన్ ఏ-7 సుందర్ కలెక్టర్ తో పాటు ఉన్నారు.


V స్మార్ట్ యాడ్స్

**Insurance**
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్.
9246761404
08672-221097

**మస్కిటో డోర్స్&విండోస్**
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును.
సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం
సెల్:9182197822
9121605277

**ఆర్గానిక్ తేనె**
సెల్: 7981850205

ఆర్గానిక్ తేనె
మచిలీపట్నంలో... ఆర్గానిక్ తేనె కోసం సంప్రదించండి: 7981850205

**శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము**
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి : 96407 54054-91828 17435

**LOANS**
HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**SRI ANJANEYA TRADERS**
శ్రీ ఆంజనేయ ట్రేడర్స్ మచిలీపట్నం

ANTI PUNCTURE OIL యాంటీ పంచర్ లిక్విడ్
మీ వాహనం ఏదైనా ఎటువంటి టైర్ అయినా
• టైర్ పంచర్ అవ్వడం • టైర్ వేడెక్కి పగిలిపోవడం • టైర్ అరిగిపోవడం
ఇలాంటి సమస్యలన్నింటికి చెక్ పెట్టండి
యస్. యస్. సిలెంట్ పంచర్ ఆయిల్ (యాంటీ పంచర్ లిక్విడ్)
BEL COMPANY Back side, Edepalli, Machilipatnam - 521001
Ph : 8555963793, 8143143422

**రత్నం కంప్యూటర్స్**
వేసవి ప్రత్యేక కంప్యూటర్ కోర్సులు
20సం॥ల అనుభవం గల కంప్యూటర్ శిక్షణ సంస్థ. డైరెక్టర్ చే నడపబడు సంస్థ. మావద్ద ప్రత్యేక శ్రద్ధతో కంప్యూటర్ కోర్సులు నేర్పబడును.
M.S. OFFICE
D.T.P., TALLY.ERP9., INTERNET - CONCEPTS HARD WARE
ఉదయం8గం॥ల నుంచి రాత్రి 8 గం॥ల వరకు పిల్లలకు ప్రత్యేక బ్యాచ్‌లు కలవు.
కంప్యూటర్ హార్డ్‌వేర్ చేయబడును. నేర్పబడును
రత్నంకంప్యూటర్స్ జవ్వారుపేట, వాణిహాస్పటల్ ఎదురుగా.మచిలీపట్నం.
సంప్రదించండి: 9885789811

**వి స్మార్ట్ యాడ్స్** కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
సంప్రదించండి 9848667347

**LOANS**
BUSINESS LOANS MORTGAGE LOANS CONTACT: 9491624334

**LOANS**
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

**అమ్మబడును**
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205
సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

**వంట మనిషి కావలెను**
మచిలీపట్నం జల్దువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205

**మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం**
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి.
నందిని ఆటోమొబైల్
అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును.
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002.
సెల్ : 9848520822



# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే గ్రామదర్శిని నిర్వహణ : కలెక్టర్

**(వి న్యూస్ మచిలీపట్నం):** గ్రామాల్లో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి గ్రామ దర్శిని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. గ్రామాల సందర్శనలో అధికారుల దృష్టికి వచ్చిన దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించినప్పుడు అధికారుల జీవితం ధన్యమవుతుందని కలెక్టర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో గ్రామదర్శిని ప్రత్యేకాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు రెండు విడతలుగా గ్రామ దర్శిని కార్యక్రమం నిర్వహించి 150 గ్రామాలు కవర్ చేయడం జరిగిందని అన్నారు. మొదటి విడత గత అక్టోబర్ 14న నిర్వహించిన గ్రామదర్శినిలో వివిధ శాఖలకు సంబంధించిన 1,603 సమస్యలు అధికారులు గుర్తించగా వాటిల్లో 381 వివిధ శాఖల వద్ద పెండింగ్ ఉన్నాయని, రెండవ విడత గత నవంబర్ 19న నిర్వహించిన గ్రామదర్శినిలో 1465 సమస్యలు గుర్తించగా వాటిల్లో 1170 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. పెండింగ్ సమస్యలలో ముఖ్యంగా పంచాయితీ, అంగన్వాడి, గృహనిర్మాణం, పాఠశాల విద్యకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చాయని అన్నారు. పెండింగ్ సమస్యలు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు కృషి చేయలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ సమస్యల వారీగా, అధికారులు వారీగా, శాఖల వారీగా పెండింగ్ పై సమగ్రంగా సమీక్షించారు. గ్రామ దర్శిని సమస్యలు పరిష్కరించినప్పుడు పరిష్కార చర్యలకు సంబంధించి పోటోలు అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. గుర్తించిన సమస్యలలో ఆర్థిక, ఆర్థికేతర సమస్యలుగా విభజించి ఆర్థి కేతర, తక్షణం పరిష్కరించగల్గిన వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామదర్శినిలో అధికారులు గ్రామాలు సందర్శించినప్పుడు ఆయా ప్రాంతాల్లో దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచని సమస్యలు



అధికారుల దృష్టికి వచ్చే అవకాశం ఉందన్నారు. అట్టి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రతి అధికారి వారి రెగ్యులర్ విధులకు భిన్నంగా గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరించే చక్కని అవకాశం గ్రామదర్శిని కల్పిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వచ్చే సమావేశంలో గ్రామదర్శిని అధికారుల అనుభవాలు వివరించవలసి ఉంటుందన్నారు. ఉత్తమ పరిష్కార చర్యలు తీసుకున్న అధికారులు ఉత్తమ అనుభవాలు తెలిపిన అధికారులకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. వివిధ శాఖల అధికారులు గ్రామదర్శినిలో గ్రామాల్లో పాఠశాలలు సందర్శించినప్పుడు కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా ఉన్నాయని గ్రామదర్శిని అధికారులు కలెక్టరుకు వివరించారు. గ్రామదర్శినిలో పాల్గొన్న అధికారులు వారి దృష్టికి వచ్చిన సమస్యలపై నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నివేదిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. పాఠశాలల సందర్శనలో బరువు తక్కువ విద్యార్థులు, ఎత్తు తక్కువ విద్యార్థులను గుర్తించి వారి వివరాలు నమోదు చేసుకొని వాటిని అప్లోడ్ చేసిన ఎడల సంబంధిత శాఖల పరిష్కార చర్యలు తీసుకుంటాయన్నారు. సమస్య తీవ్రత ఉన్న చోట్ల బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, డిపివో నాగేశ్వర నాయక్, ఆర్డివోలు ఐ. కిషోర్, పద్మావతి, విజయకుమార్, డ్వామా పిడి జి.వి. సూర్యనారాయణ, ముడా విసి నారాయణ రెడ్డి, డి ఈవో తాహెరా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# భారత సాయుధ బలగాలు చూపిన తెగువ ఎనలేనిది : రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



**ఢిల్లీ :**1971లో జరిగిన యుద్ధం అమానుషత్వంపై మానవీయత, అన్యాయంపై న్యాయం సాధించిన విజయమని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌పై భారత్ విజయాన్ని పురస్కరించుకొని 'విజయ్ దివస్'సందర్భంగా కేంద్ర మంత్రి ఈ విధంగా మాట్లాడారు. 1970వ దశకంలో పాకిస్థాన్‌పై జరిగిన యుద్ధం బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన సంగతి తెలిసిందే.

'అసమాన ధైర్యం, శౌర్యపరాక్రమాలు, త్యాగవీరులైన సాయుధ బలగాలకు దేశం మొత్తం ఘన నివాళి అర్పిస్తోంది. 1971లో జరిగిన యుద్ధం క్రూరత్వంపై మానవత్వం, దుష్ప్రవర్తనపై ధైర్యం, అన్యాయంపై న్యాయం సాధించిన విజయం. సాయుధ బలగాలను చూసి యావత్ దేశం గర్వపడుతోంది' అని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. యుద్ధంలో అమరులైన జవాన్లకు ట్విటర్ ద్వారా నివాళులు అర్పించిన విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జయశంకర్.. సైన్యం సేవలు, త్యాగాలను కొనియాడారు. విజయ్ దివస్ సందర్భంగా ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే 'ఎట్ హోం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాన మంత్రితో పాటు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించడంలో భారత సైన్యం కీలక పాత్ర పోషించింది. 1971లో తూర్పు పాకిస్థాన్‌లో మొదలైన స్వాతంత్ర్య పోరు భారత్-పాక్ మధ్య యుద్ధానికి దారి తీసింది. చివరకు భారత సైన్యం పాక్‌ను ఓడించి, బంగ్లాదేశ్ అవతరణకు అండగా నిలిచింది. ఈ సమయంలో సుమారు 93వేల పాకిస్థాన్ సైనికులు భారత సాయుధ బలగాల ముందు లొంగిపోయారు. ఆ విజయానికి గుర్తుగా భారత్‌లో ఏటా డిసెంబర్ 16న విజయ్ దివస్‌ను నిర్వహిస్తారు.

# భుట్టో... ఖబడ్దార్ దేశవ్యాప్త నిరసనలకు భాజపా పిలుపు

**ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీపై పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో వ్యక్తిగతంగా చేసిన అనుచిత వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ తీవ్రస్థాయిలో స్పందించింది. పాక్ మంత్రి వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించిన భాజపా నేతలు.. దిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. పాక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు భుట్టో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పాక్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యల్ని నిరసిస్తూ శనివారం దేశవ్యాప్తంగా నిరసనలకు భాజపా పిలుపునిచ్చింది. భుట్టో వ్యాఖ్యలు సిగ్గుచేటని.. ఆయన వ్యాఖ్యల్నినిరసిస్తూ దేశంలోనిహోఅన్ని రాష్ట్రాల రాజధాని నగరాల్లో పాకిస్థాన్, పాక్ మంత్రి భుట్టో దిష్టిబొమ్మల్ని శనివారం తగలబెట్టనున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొంది. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడం, అక్కడ అన్యాయం, అరాచకాలు రాజ్యమేలడం, సైన్యంలో విభేదాలు, ప్రపంచంతో సంబంధాలు క్షీణిస్తుండటం, ఉగ్రవాదులకు స్వర్గధామంగా ఉండటం వల్ల వాటి నుంచి ప్రపంచం దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి సిగ్గుమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారంటూ భాజపా మండిపడింది.

ఉక్రెయిన్-రష్యా యుద్ధం సందర్భంలో అక్కడ చిక్కుకుపోయిన భారతీయులతో పాటు కొందరు పాక్ విద్యార్థుల్ని సైతం మోదీ సర్కార్ కాపాడిన విషయాన్ని ఈ సందర్భంగా భాజపా గుర్తు చేసింది. ఆ మిషన్‌కు ప్రధాని మోదీనే సారథ్యం వహించారని తెలిపింది. అలాంటి ప్రధాని మోదీ పట్ల మంత్రి భుట్టో ఉపయోగించిన భాష తీవ్ర గర్హనీయమని తెలిపింది. అతడు వాడిన భాష రాజనీతిజ్ఞత స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉందని.. ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తి అన్ని హద్దులు మీరి మాట్లాడారని మండిపడింది. అసలు గ్లోబల్ లీడర్‌గా ఉన్న మోదీ గురించి వ్యాఖ్యానించే స్థాయి ఆయనకు ఉందా అని ప్రశ్నించింది. భుట్టో చేసిన వ్యాఖ్యలతో ఆ దేశ ప్రతిష్ఠ మరింత దిగజారిందని పేర్కొంది.

**పాకిస్థాన్.. నీ తీరు మార్చుకో: విదేశాంగ శాఖ**

పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో చేసిన వ్యాఖ్యలు అనాగరికమని కేంద్ర విదేశాంగ శాఖహొకొట్టిపారేసింది. పాకిస్థాన్‌వి దిగజారిన వ్యాఖ్యలని మండిపడ్డ భారత్.. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను గుర్తించలేని అసమర్థత ఆయన వ్యాఖ్యల్లో స్పష్టమవుతోందని విమర్శించింది. ఉగ్రవాదంపై పాకిస్థాన్ తమ చేష్టలను ఇకనైనా మార్చుకుని, పొరుగు దేశాల పట్ల స్నేహంగా ఉండాలని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హితవు పలకడంపై స్పందిస్తూ పాక్ విదేశాంగశాఖ మంత్రి ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకొని అనుచిత వ్యాఖ్యలు చేయడంపై భారత్ తీవ్రంగా స్పందించింది.

'పాకిస్థాన్ మంత్రి 1971లో ఈ రోజును మర్చిపోయారు. బెంగాలీలు, హిందువుల పట్ల పాకిస్థాన్ పాలకుల మారణహోమానికి ఇది ప్రత్యక్ష ఫలితం. దురదృష్టవశాత్తు.. పాక్ తన మైనారిటీల పట్ల వ్యవహరించే విషయంలో పెద్దగా మారినట్లు కనిపించడం లేదు. ఇప్పుడు ప్రధాన అంతర్జాతీయ అజెండా ఉగ్రవాద నిరోధక చర్యలే. కానీ, ఉగ్రవాదులకు, ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పించడం, ఆర్థిక సాయం అందించడంలో పాక్ తిరుగులేని పాత్ర. న్యూయార్క్, ముంబయి, పుల్వామా, పఠాన్‌కోట్, లండన్ ఇలా ఎన్నో నగరాలు పాక్ ప్రేరేపిత ఉగ్రవాద మచ్చలు కలిగి ఉన్నాయి. ఈ హింస.. పాక్ ప్రత్యేక ఉగ్రవాద జోన్ల నుంచి పుట్టుకొచ్చింది. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు పాకింది. 'మేక్ ఇన్ పాకిస్థాన్' ఉగ్రవాదాన్ని అరికట్టాల్సి ఉంది' అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు.

'ఒసామా బిన్ లాడెన్‌ను అమరవీరుడని కీర్తిస్తూ.. లఖ్వీ, హఫీజ్ సయీద్, మసూద్ అజార్, సాజిద్ మీర్, దావూద్ ఇబ్రహీం వంటి ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశం పాకిస్థాన్. ఐరాస ప్రకటిత 126 మంది ఉగ్రవాదులు, 27 ఉగ్రవాద సంస్థలను కలిగి ఉన్నామని మరే ఇతర దేశం గొప్పగా చెప్పుకోదు! పాక్ ఉగ్రవాది అజ్మల్ కసబ్ బుల్లెట్ల నుంచి 20 మంది గర్భిణులను కాపాడిన ముంబయి నర్సు అంజలి కుల్తే సాక్ష్యాన్ని ఐరాస భద్రతా మండలిలో పాక్ మంత్రి విని ఉండాల్సింది. కానీ, తన దేశ పాత్రను మాయం చేసేందుకు ఆయన ఎక్కువ ఆసక్తి చూపారు. ఉగ్రవాదాన్ని తమ దేశ విధానంలో భాగంగా మార్చుకున్న పాక్ మంత్రి.. తన దేశ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి' అని బాగ్చీ విమర్శలు గుప్పించారు.

## పైడమ్మ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు - కాగిత కృష్ణ ప్రసాద్



**(వి న్యూస్ పెడన):** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పైడమ్మ అమ్మవారిని పెడన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పైడమ్మ అమ్మవారి ఆలయానికి తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఎల్లవేళలా కలగాలని అందర్నీహొపైడమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు కలిగేలా దీవించాలని అన్నారు. కాగిత కృష్ణ ప్రసాద్ వెంట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య,మాజీ కౌన్సిలర్ కోసం ఆనందరావు,గూడూరు మాజీ ఎంపిపి కాసగాని శ్రీనివాసరావు, బొర్రా కాశీ, పరస జితేంద్ర, తమ్మా భీమయ్య,కారుపర్తి శ్రీనివాస్, వంకా ప్రసాద్, మేడక శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ జనరేషన్ టీమ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**(వి న్యూస్ చేబ్రోలు):** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన విద్యార్థులు సమూహంగా ఏర్పరుచుకున్న యంగ్ జనరేషన్ టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ దత్త గ్రామాలైన నారాకోడూరు, వేజెండ్లతో పాటు అంగలకుదురు సమీపంలోని దుండిపాలెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అవసరమైన వివిధ సామాగ్రిని అందజేసారు. నారాకోడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు నిత్య అవసరమైన కూలింగ్ వాటర్ టిన్స్‌ను అందజేసి నీటి ప్రాముఖ్యతను తెలియజేసారు. వేజెండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు కూలింగ్ వాటర్ టిన్స్‌తో పాటు స్టేషనరీను అందించారు. అంగలకుదురు సమీపంలోని దుండిపాలెం గ్రామంలోని 250 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్‌ను అందజేసి ఆహార పరిశుభ్రత %--% ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అందజేసారు. వివిధ గ్రామాల్లో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించిన యంగ్ జనరేషన్ టీమ్ విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## పొన్నూరు లో మెగా రక్తదాన శిబిరం



**(వి న్యూస్ పొన్నూరు):** 51 వ విజయ్ దివస్ సందర్భంగా మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ , ది ఎక్స్ సర్వీస్ మ్యాన్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థల వారి సంయుక్త ఆధ్వర్యంలో దేశం కోసం అసువులు బాసిన అమర జవాన్లకు నివాళులర్పించడం జరిగింది , మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల శెట్టి ఉమాశంకర్ గుడివాడ పవన్ కాట్రగడ్డ విజయకుమార్ మురుగుల సాంబశివరావు రాంబాబు నాయక్ జక్కా శీను ది ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు
షేక్ మస్తాన్, నాగేశ్వరరావు, మహమ్మద్ రఫీ, ఎం అలీ, ప్రసాదరావు, షేక్ లతీఫుల్ల, చుండూరు వెంకటేశ్వర్లు, షేక్ మాలిక్, వి ఆర్ ఎన్ రెడ్డి, షేక్ అక్బర్ వలి, షేక్ జహీరుద్దీన్,హొఎందరో రక్తదాతలు రక్తదానం చేసి ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగించారు.హొ

## రంగారావు ఎస్సీ ఉద్యోగి కావడం వల్లనే తీవ్ర క్రమశిక్షణా చర్యలు

### ఆధారాలు లేని ఫిర్యాదులపై తీవ్రమైన శిక్షలు బాధాకరం



**(వి న్యూస్ చల్లపల్లి):** ఆధారాలు లేని రుజువు కాని ఫిర్యాదులపై అధికారులు నిర్బంధ పదవీ విరమణ లాంటి తీవ్రమైన క్రమశిక్షణా చర్యలు విధించడం తనకు తీవ్ర ధ్రిగ్భ్రాంతిని కలిగించిందని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.అవనిగడ్డ పంచాయితీ లోని జననమరణ రిజిస్టర్లో నెలకొన్న లోపాలకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై నిర్బంధ పదవీవిరమణకు గురైన చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ ఈఓ వి.రంగారావును మోపిదేవి లో తన నివాసానికి వెళ్లి సురేష్ బాబు పరామర్శించారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ రికార్డ్ లో 1992 సంవత్సరంలో జరిగిన నమోదులో జరిగిన లోపాలకు 2015 లో విధుల్లో చేరిన కార్యదర్శి రంగారావును బాధ్యుణ్ణి చేస్తూ అధికారులు నిర్బంధ పదవీ విరమణ లాంటి తీవ్రమైన శిక్ష ను విధించటం బాధాకరం అన్నారు.రంగారావుపై ఈ తరహా చర్యలు సహజన్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. విచారణ కూడా పారదర్శకంగా, నిస్పక్షపాతంగా జరిగినట్లు లేదన్నారు. కేవలం రంగారావు ఎస్సీ ఉద్యోగి కావడం వల్లనే ఇలాంటి తీవ్రమైన క్రమశిక్షణ చర్యలకు గురయ్యారనే అనుమానం కలుగుతుందన్నారు. ఏసిబి, ఇతర క్రిమినల్ కేసుల్లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడి జైలు శిక్ష అనుభవించిన ఉద్యోగులు కూడా నెలల లోపు వ్యవధిలో తిరిగి ఉద్యోగాలు పొందుతున్నారని గుర్తుచేశారు. పని ఒత్తిడి వల్ల నిజంగా రంగారావు తప్పు చేసివుంటే నాలుగు సంవత్సరాలకు పైగా పదవీకాలం ఉన్న వ్యక్తిపై ఈ తరహా తీవ్రమైన క్రమశిక్షణా చర్యలకు గురిచేయడం ఆశ్చర్యకరంగా ఉ ందన్నారు .కార్యదర్శి రంగారావుకు ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అండగా ఉంటుందని, తనకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.రంగారావుకు జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సురేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేడేపల్లి సుబ్బారావు,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడు మండలంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి

**(విన్యూస్ మచిలీపట్నం ):** బాపులపాడు(తిప్పనగుంట, సిరివాడ) , ఉంగుటూరు(వెల్దిపాడు, తరిగొప్పల) మండలంలోని ఈ గ్రామాల్లో క్లస్టర్,యూనిట్ ఇంచార్జ్ ల సహకారంతో లిఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఎమ్మెల్సీ, గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ లిబచ్చుల అర్జునుడు, లిగన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వద్రానం హరిబాబు నాయుడు లు పాల్గొన్నారు. 2024 లో ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా మళ్ళీ రెపరేపలాడుతుంది అని ,నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించండి. గన్నవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పదంలోకి తీసుకువెళ్తాను అని అన్నారు.
జగనన్న కాలనీల పేరుతో వైసీపీ నాయకులు గ్రామాల్లో భూమి కొనుగోళ్ల విషయాల్లో భారీ కుంభకోణాలకు దారి తీశారు అని అన్నారు. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యుడు పార్టీ మారి నియోజవర్గానికి ఏమి అభివృద్ధి చేసాడు అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక పరిశ్రమలు లేక చదువు పూర్తి చేసుకున్న నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు తరలి పోతున్నాయని ఫలితంగా ఇక్కడి యువతకు ఉద్యోగాలు లేక



పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని మన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అని చదువుకున్న యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ మూడున్నర ఏళ్ళలో ప్రజా సమస్యల పరిష్కారంలో ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం విఫలం అయ్యిందని, సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి అని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని, ప్రజా సమస్యలను తెలుగుదేశం ప్రభుత్వమే పరిష్కారం చేస్తుంది అని ప్రజలకు తెలిపారు.ప్రతి గడపకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి వెళ్తున్నప్పుడు ప్రజల్లో మంచి స్పందన వస్తుందని ప్రజల్లో ఈ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతని కళ్ళల్లో కట్టినట్లు చూపిస్తున్నారు. దిశా చట్టం తీసుకొచ్చి మహిళలకు రక్షణ అని చెప్పి రాష్ట్రంలో మహిళలపై అత్యధికంగా దాడులు జరగడం ఈ వైసీపీ ప్రభుత్వానికి చెల్లుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరావు, రాష్ట్ర బిసి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చెన్నూబోయిన శివయ్య, జిల్లా రైతు ఉపాధ్యక్షుడు మొవ్వ వెంకటేశ్వరరావు, మాజీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం,క్లస్టర్ మజ్జిగ నాగరాజు,గ్రామ పార్టీ అధ్యక్షుడు సాయిల నాగేశ్వరరావు, సిరివాడ గ్రామ అధ్యక్షుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం నాకివ్వండని అభ్యర్ధించిన మాజీ ఎమ్మెల్యే రావి

### - గుడివాడ ప్రజలకు మంచి పాలనను అందిస్తా
### - అన్యాయం, అక్రమాలు చేసిన వారిని వదిలిపెట్టను
### - 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' అనూహ్య స్పందన
### - వ్యాపారుల సమస్యలను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రావి




**(వి న్యూస్ గుడివాడ):** 2024 ఎన్నికల్లో ఒక్క అవకాశం తనకివ్వాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు గుడివాడ నియోజకవర్గ ప్రజలను అభ్యర్థించారు. శుక్రవారం కృష్ణాజిల్లా గుడివాడలో "ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో స్థానిక ఏలూరు రోడ్డు నుండి నాగవరప్పాడు వరకు పలువురు వ్యాపారులను కలిశారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను వ్యాపారులకు వివరించారు. వ్యాపారుల సమస్యలపై పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. అనేక చోట్ల ప్రజలను కలిసి "ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇస్తే మంచి పాలనను అందిస్తానని చెప్పారు. గత మూడున్నరేళ్ళుగా ప్రజలు అన్యాయానికి గురవుతూ వస్తున్నారన్నారు. అనేక అక్రమాలకు పాల్పడ్డారని గుర్తుచేశారు. అన్యాయం, అక్రమాలకు పాల్పడ్డ వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్యుడికి న్యాయం జరగడం లేదని అన్నారు. అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైళ్ళకు పంపుతున్నారన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వంలో ఎటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం లేదన్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగమే నడుస్తోందన్నారు. జగన్మోహనరెడ్డి పాలన చాలా ప్రమాదకరమన్నారు. ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చినందుకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేస్తోందన్నారు. గుడివాడలో ఎమ్మెల్యే కొడాలి నానిని 20ఏళ్ళుగా గెల్పిస్తూ వస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని ఏ విధంగా లూటీ చేస్తున్నారో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కొడాలి నాని మంత్రిగా ఉన్న మూడేళ్ళలో సన్నబియ్యం పెద్దఎత్తున ఇతర దేశాలకు ఎగుమతయ్యాయని ఆరోపించారు. దీనిపై స్పష్టమైన ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే కొడాలి నాని మహిళలను ఇష్టానుసారంగా దుర్భాషలాడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బును ఖర్చు చేసి మళ్ళీ గెలవాలని చూస్తున్నాడన్నారు. ఇటువంటి ప్రమాదకర పరిస్థితులను అరికట్టకపోతే భవిష్యత్తులో గుడివాడ నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. చంద్రబాబు జిల్లాల పర్యటనలకు పెద్దఎత్తున ప్రజలు తరలివస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రజల అభ్యున్నతికి, రాష్ట్రాభివృద్ధికి ఆదర్శవంతమైన పాలనను అందిస్తారని రావి చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, టీడీపీ నేత తిరువీధి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు దళిత మహిళా సర్పంచ్ సస్పెన్షన్ ఎత్తివేత..



**(వి న్యూస్, కలిదిండి) :** స్థానిక మండల పరిధిలోని కోరుకొల్లు గ్రామపంచాయతీ దళిత మహిళ సర్పంచ్ బట్టు లీలా కనకదుర్గ సస్పెన్షన్ అనేక నాటకీయ పరిణామాల తరువాత, హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు మేరకు, ఉన్నత స్థాయి అధికారుల నుండి సస్పెన్షన్ ఎత్తివేత ప్రతులను , స్థానిక మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో, పంచాయతీ కార్యదర్శి రాగాల ఉదయ్ కుమార్, శు క్రవారం ఉదయం సర్పంచ్ లీలా కనకదుర్గ ఇంటి వద్ద ఆమెకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ దాదాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లో ఉన్నటువంటి, ప్రజాస్వామ్యం గెలిచినట్లు వాపోయారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279